జోరుగా వర్షం కురుస్తూంది. కళ్ళు పొడుచుకున్నా కనబడని చీకటి ఆవరించుకుంది. కీచురాళ్ళు గోలగా అరుస్తున్నాయి. కప్పలు సప్తస్వరాలు పలికిస్తున్నాయి. ఆ వర్షంలో, వీస్తూన్న గాలిలో విరబోసుకున్న తలలలా వూగుతున్నాయి చెట్లు. ప్రకృతి భయానకంగా ఉంది.

గదిలో బిక్కుబిక్కుమంటూ ఒదిగి కూర్చుంది సీత. వర్షం అంటే సంతోషంతో అరుస్తున్నాయి కప్పలు. 'ఇంకాకురు ఇంకాకురు' అంటున్నాయి కాబోలు. శక్తినంతా ధారపోసి అరుస్తున్నాయి కీచురాళ్ళు. ప్రేయసిని ఆకర్షించడం కోసం అలా తమ రెక్కలని కాళ్లతో రుద్ది చప్పుడు చేస్తాయి కీచురాళ్ళు అంటారు. ఏమో మరి. దుమ్ము కడుక్కుపోయిన చెట్లు పొద్దుటయేసరికి సూర్య కాంతిలో తళతళ మెరుస్తాయి. విరిగిన సూర్యకిరణాలు ఇంద్ర ధనువులు పరుస్తాయి. కూర్చుని దీపం కేసి చూస్తూ వూహించుకుంటూంది సీత.

రోజూ వర్షం రాదు. కాని ఇలా ఒదిగి కూర్చోడం, దీపంకేసి చూడ్డం సీతకి అలవాటయిన పని—దినచర్య. కోడి కూసే టైముకి కోడికంటే ముందే లేచిన సీత రోజూ ప్రభతి దీర్ఘ నిద్రలో మునిగినా తను కనుమూయలేదు. ఆయన ఇంటికి రావాలి భోజనం చెయ్యాలి. పక్కమీద ఏ గొడవా లేకుండా వాలాలి. అప్పుడు— ఇక ఇల్లు చక్కపెట్టి తను పడుకోవాలి ! సీత ! ఏం పేరు ? అని సన్నగా నవ్వుకుంది సీత. నా ఈ జీవిత పథం వూహించి అమ్మా నాన్న పదకొండో రోజున పెట్టారా ఆ పేరు ?...లేదు...అమ్మా నాన్నా ఇలా ఎప్పుడూ వూహించి ఉండరు. పచ్చని దబ్బపండు లాంటి శరీరచ్ఛాయ చూసి, చేపపిల్లల్లా మెరిసే కళ్ళు చూసే ఆ పేరు పెట్టి ఉంటారు. నిట్టూర్చింది సీత. అనుకోకుండానే ఎడం చేత్తో కుడి చేయి తడిమి చూసుకుంది. ఆ బంగారు ఛాయ ఏమైంది ? మెరిసే కళ్లిలా శ్రావణ మేఘాలయ్యాయేమిటి ?

దూరంలో ఎక్కడో పిడుగు పడింది. ఆ పిడుగు పాటుకి ప్రభతే దద్దరిల్లి పోయింది. దీపంకేసి రెప్పవాల్చక చూస్తున్న సీత అదరిపడింది. ఈ పిడుగు ఎక్కడ పడిందో ? వారున్న కాంతం ఇంటిమీదా ? నే పుట్టి పెరిగిన తాతగారి వూరిలోనా ? నా పచ్చని జీవితం మీదా ? ఎక్కడ పడిందీ పిడుగు ? అనుకుంది సీత. వానజోరు ఎక్కువ అయింది. కప్పలగోల కీచురాళ్ళ అరుపులతో పోటీ పడుతోంది. చీకటి కంటికి కనబడుతోంది ! కిరసనాయిలు తగ్గిపోతూన్నట్టుంది. దీపం భగ్గు భగ్గున మండుతోంది. చిమ్నీ అంతా మసి బారుతోంది. అయినా ఆ పరుచుకున్న చీకటిలోంచి చూస్తూంది సీత.

గతంలో—

సీత కలవారింటి పిల్ల. అందంగా నాజూకుగా వయ్యారాలు పోయే సీత మేలిమిరంగు శరీరం, వంపులు తిరిగిన పొంకం చూసి కళ్ళు కుట్టుకోని కుర్రవాడులేడు. దిష్టి తీసిన మిరపకాయల ఘాటుతో ఉక్కిరి బిక్కిరి కాని నాయినమ్మ లేదు ! సీత కలల్లో నీలి నీలి ఆకాశపు తెరలతో తేలి ఆడుతూండేది. కాళ్లకీ చేతులకీ గోరింటాకు పెట్టుకుని ఒక చోట కూర్చోలేక తేలిపోతూ నడిచే సీతని చూసి 'ఎక్కడికే ఆ పరుగూ ? పిచ్చి !' అని కేకలు వేసేవాడు పెద్ద మామయ్య. పెద్ద

మామయ్య ఒలకపోసిన ఆపేక్షతోనే పెరిగి పెద్ద
యిన సీతకి ఆ రంగు వచ్చిందని వేళాకోళం చేసే
వారు అందరూ వయ్యారంగా వాలుజడ స్కీరు
దులమీద ఆడుతూండే పరికిణీ కుచ్చెళ్లు తన్ను
కుంటూ నడిచిన సీతనీ— ఎక్కడికే ఆ పరుగూ ?
అంటూ కేకలు వేసేవాడు పెద్ద మామయ్య!
పెద్ద మామయ్యకి ఆడది నడిస్తే పరుగులా
కన్పిస్తుంది కాబోలు ! అని వేళాకోళం చేసేది
సీత.

పెద్ద బావని చేబట్టాలని పట్నంలో కాపురం
పెట్టాలని కోటి కోర్కెలతో సతమత మయ్యే
సీతకి మూగతనం ఆవరించేది బావముందు. బావ
చదువుకున్నవాడు. సరసుడు. తను మాట్లాడితే
మోటుగా ఉంటుందేమో, నవ్వుతాడేమో ! చిన్న
చూపు చూస్తాడేమో ! అని హడలిపోతూ, బెద
రిన లేడిలా పల్కులకు పారిపోయేది సీత. కలిసిన
కుటుంబాల మధ్య అందరి పిల్లలూ ఒక్కలాగే
పెరుగుతూ వస్తారు. ఎవరిలోని ప్రత్యేకతలూ
అప్పట్లో ఎవరూ గుర్తించరు.

పెద్ద బావ పట్నం చదువు ముగించేసరికి
పెద్ద మామయ్య ఆస్తి సగం తరిగింది. అయినా
కుర్రవాళ్ల ఆశలకి అడ్డువచ్చే రకంకాదు పెద్ద
మామయ్యది. 'ఇద్దరు కొడుకులేగా. పోనీలే చదువు
కోని. వీడికి సీతని కట్టబెడతాను. వాడికి వెంకట
లక్ష్మినిచ్చి కట్టబెట్టేస్తాను. సరిపోయింది.' అని
నిశ్చింతగా ఉండే పెద్ద మామయ్య అనుకోకుండా
మంచం ఎక్కాడు. ఎండనక వానసక పొలం
పనులమీద, పొగాకు వ్యాపారం మీద తిరిగే పెద్ద
మామయ్య ఉన్నట్టుండి — మొదలు నరికిన
చెట్టులా పడిపోయాడు. పచ్చటి సంసారంలో
చిచ్చులు పుట్టాయి. 'చదువుకని నీ ఆస్తి అంతా
తగలెట్టి నాశనం చేశావు. మిగిలిందంతా చిన్న
వాడిదే !' అంటూ వెంకటలక్ష్మి తండ్రి కరణం
మునసబుల అండచూసుకుని తీర్పు చెప్పాడు. పెద్ద
బావని చూస్తే తన్మయం చెందే సీతకి బావకి
ఆస్తిలేక పోతేనేం? అనిపించింది. కాని సీత తండ్రి
గారి కిదేం నచ్చలేదు. 'అదేవిటి ? రామకొండని
ఏం చదువుకోవద్దన్నాడా ? పొలంలో పాతుకు
పొమ్మని చెప్పలేదే ! వాడే చదువద్దు మొర్రో
మన్నాడు. అంచేత పెద్దవాణ్ణి అన్యాయం చేస్తారా?'
అని పేచీకి దిగాడు. 'అయితే సీతని రామకొండకే
ఇస్తాను.' అన్నాడు. ఆ మాటలు విని అదరి
పోయింది సీత. ఇదేం అన్యాయం ! వీళ్లు మనుష్యు
లనే చూస్తారేం ! మమతల సంగతి పట్టించు
కోరేం ? అని లేని గోడలకి తల బాదుకుని ఏడ్చింది
సీత. సీత పడిన బాధ దండగే అయింది. భవి
ష్యత్తు మీద ఆశలేని తండ్రి ఎవరేనా ఉంటారా?
సీత తండ్రి అంత వాజమ్మకాదే ! ఆస్తి
పాస్తులు లేని పెద్దవాడికి పిల్లనివ్వనన్నా చదువు
కున్నవాడు. చక్కని ఉద్యోగం వస్తుంది. అన్న
ఆశను వదులుకోలేదు. వెంకటలక్ష్మి తండ్రి
పట్టు వదలకపోతే అప్పుడు చూసుకోవచ్చు. అని
వూరుకున్నాడు. వెంకటలక్ష్మి తండ్రి ఆత్ర
పడ్డాడు. పెద్దవాడి చేతిలో రెండొందలు పెట్టి
ఉద్యోగం చూసుకోమని పంపేశాడు. పెద్దరికం
వహించి రామకొండకి వెంకటలక్ష్మిని పెళ్లిచేసి
అమ్మయ్య ! అని నిట్టూర్చాడు— బరువు
దింపుగొన్నట్టు. వెంకటలక్ష్మి వంటిట్లోనూ,
రామకొండ పొలంలోనూ ప్రవేశించడంతో సీత
జీవితంలో ఒక అధ్యాయం ముగిసి ఇంకో అధ్యాయానికి
ప్రారంభం అయింది.

తండ్రి ఏం చేయలేక పళ్లు కొరికి వలుగుర్నీ
శాపనార్థాలు పెడుతూంటే సీత కెక్కడికేనా
పారిపోవాలనిపించేది. ఎక్కడికి పారిపోతుంది ?
ఎప్పుడు తెగిద్దామన్నా, నడిస్తే చాలు ఏమిటా
పరుగు ? ఎక్కడికా పరుగు ? అని హెచ్చరించే
పెద్ద మామయ్య మాటలే చెవుల రింగుమం
టూంటే, ఎక్కడికి వేస్తుంది— అడుగు ! పెద్ద
బావకి పట్నంలో ఉద్యోగం అయిందనగానే కొండంత
ధైర్యం వచ్చింది సీతకి. అబ్బ ! ఇక నా జీవితం
ఒక దారిన పడుతుంది. బావతో హాయిగా
కాలం గడిచిపోతుంది— అని పంచరంగుల కలలు
కని వూహల ఉయ్యాలలో వూగనారంభించిందిసీత
లేత వయసు. మమతల కొలనైన లేతమనసు.

ఉద్యోగంలో చేరిన పెద్దబావ ఇంతగా మారా
డని ఎలా తెలుస్తుంది ?.... సీత ఉంటే చాలనే
పెద్ద బావ సీతని చేసికుందుకిన్ని షరతులు
పెట్టాడని ఎవరనుకున్నారు ?

చిన్న సైజు కాపరానికి కావలసిన సరంజామా
అంతా కొనిచ్చారు. అల్లుడిగారికి చిన్న మోటారు
సైకిలు కొనిచ్చారు. పిల్లని పట్నం తీసికెళ్లి
ఏలుకుంటేనే చాలు. అదే పదివేలు అని ఉబ్బి
పోయారు సీత తల్లిదండ్రులు. ఎంతో కష్టం
మీద, పదివేలు అప్పుమీద సీత కళ్యాణం అయిం
దనిపించారు. నాల్గో నాటికల్లా భార్యా సమేతంగా
పట్నం కాపురానికి వచ్చాడు పెద్దబావ.

పిల్ల జమిందారు ఫాయిలో ఉద్యోగానికి
పోతూ వస్తూవుండే బావని వెలిగే కళ్లలో
నింపుకొని ఆనందంగా బ్రతకడం నేర్చుకుంది
సీత. మోటారుసైకిలు వీధి అరుగు పక్కగా నిల
బెట్టి సన్నగా ఈలవేస్తూ "ఓయి సీతా"
అంటూ లోపలికి వచ్చే పెద్దబావని చూసి రోజంతా
పడ్డ తాపత్రయం, ఒంటరితనం అన్నీ మరిచి
పోయి లేడిలా ముందు గదిలోకి పరిగెత్తేది సీత.
ఆఫీసుకి వెళ్లేప్పుడు ఆప్యాయంగా చేతుల్లోకి తీసు
కున్నా, ముద్దుపెట్టుకున్నా. 'అయ్యోఎవరేనాచూస్తు
న్నారేమో!' అన్న భయంలేదు ఆ ప్రేమ పక్షులకి.
రోజులు క్షణాల్లా జరిగిపోయాయి. సన్నగా మెరుపు
తీగలాఉండే సీత కొంచెం ఒళ్లు చేసింది. నడకలో
హుందా నింపుకొంది. కళ్లు కొత్త కాంతులని పుంజు
కున్నాయి. తృప్తి నిండిన జీవితంలో తేలిపోతూంది
సీత. జీతం సరిపోదని కర్చు తగ్గించాలని భయం
లేదు. ఇద్దరి కెంత కావాలేం ! అన్న నిర్లక్ష్యం.
అనుభవించడానికి కాకుంటే ఈ సంపాదన
ఎందుకు ? అన్న చిన్నతనపు దోపవడి.... విచ్చల
విడిగా కర్చుచేస్తూ సంపాదిస్తూ, నవ్విస్తూ
తను నవ్వుతూ సాగే పెద్దబావ నీడలోనే సీతనీడ
ఐక్యం చేసుకు నడిచింది...

నెలలు సంవత్సరాలైనాయి. నాల్గు సంవత్స
రాల సంసారిక జీవితం చట్టిన కన్పిస్తూంది.
సీత ముఖంమీద.. కళ్ల చుట్టూ నల్లని నీడలు—
అవి బావ రాకకోసం అలసిన కన్నులు పరచిన నీడలు!
పట్నంలో ఉద్యోగం మాటలా ? గబ్బిలాయిలా
ఇలా నీ కొంగు వదలకుండా ఉంటే నీతోపాటే
నేనూ రాతియుగానికి దారితీస్తాను ! అని
హేళనగా వ్యంగ్యంగా కోపంగా అప్పుడప్పుడు
విసుక్కునే బావను చూసి దిగ్భ్రమ చెందింది సీత.
తన చుట్టూ అల్లుకున్న రంగుల కలలు చెదరి
పోవడం, తను ఎక్కిన వూహల పాలకి క్రిందికి
దిగడం— వెన్నుమీద చరచినట్టు, మొట్టికాయ
మొట్టి చెప్పినట్టు తెలిసాయి. ఆ తెలుసుకునే
లోగానే గతం కదిలింది....

వర్తమానంలో....

సీత రేయింబవళ్లు దీన్నిగురించే ఆలో
చిస్తూంది. పట్నంలో కర్చు ఎక్కువగా ఉందని,
దగ్గరలోనే ఉన్న చిన్న పల్లెటూరిలోకి మకాం
మారింది. మోటారుసైకిలెలాగా ఉంది. ఉదయం
వెళ్లి ఉద్యోగం అయాక సాయంత్రం ఇంటికి
వచ్చేయచ్చునని సంజాయిషీ. కాని ? కాని సీత
కిందులో మోసం కల్పించింది. బావ తనకి దూరంగా
ఉండాలని కోరుకుంటున్నాడా ! తన సాన్నిహిత్యం
భరించలేని స్థితికి వచ్చాడా ?.... ఈ ఆలోచనల
అలలకి అంతులేదు. ఏదో ఒక చిన్న వూహ గులక
రాయిలా పడితేచాలు : ప్రశాంతంగా ఉన్న మాన
సిక సరస్సులో ఎడతెగని అలలు రేకెత్తడానికి.

రాత్రి పన్నెండవుతోంది. పట్నాని కెంత
చేరువలో ఉన్నా ఈ దిక్కుమానిన పల్లెటూరికి
దీపాలు లేవు ! హరికెన్‌లాంతరు వెల్గులు వింత
నీడలు పరుస్తూంటే బావ వస్తాడేమో అని అరుగు
మీద నిలబడి చూస్తూంది సీత. ఇంతరాత్రిదాకా
ఏం చేస్తున్నాడు ? ఆఫీసులోనే ఉన్నాడా ? అన్న
చిలిపి వూహ రావడంతో చిలవలూ పలవలూ
అల్లడం ప్రారంభించింది సీత అలసిన మనసు.

ఎందుకీ ఎదురు తెన్నులు చూడ్డం అన్న విస్సు
హతో లోపలికి వచ్చి దబాలున తలుపులు గడియ
వేసి వెళ్లి మంచం మీద పడుకుంది. బావ ఏం
చేస్తున్నాడు ? ఏదో ఉన్న దాంట్లోనే సర్దుకుని
కాలక్షేపం చేద్దాం— పన్నెండుకి అడవిలోకి ఊడ్చే
శాడు ? ఏం చేయలేని చేతకానితనంలో వెక్కి
వెక్కి ఏడ్చింది సీత. 'ఈ జీవితం నాకొద్దు.
నాకొద్దు' అని పదికి పదిసార్లు పల్లించింది. 'పిచ్చి
దానా, ఎక్కడికీ పరుగులు ?' అనే పెద్దమామయ్య
ఏడి ? ఎందుకిలా చచ్చి నన్ను సాధిస్తున్నాడు ?..
మామయ్యా, ఎందుకిలా చేశావు ? నా మీద
నీకెందుకింత కక్ష ! నన్నిలా రాక్షసుల్లా తినేస్తున్నా
రెందుకు ? అంటూ అరిచింది. తిట్టుకుంది.
కాని ఈ గోల ఎవరు పట్టించుకుంటారు ? సహ
వర్యానికి తహతహ. అదేలేక ఈ మానసిక ఆందో
ళన గోల. బాపరానీ చెప్తాను. అనుకుంది. ఏం
చెప్పాలనో !కాని ఆ వూహతో కొంచెం ప్రశాంతి
చిక్కి అలసిన సీత తలగడపై తలవాల్చి కళ్లు
మూసింది.... ఆ నిద్ర ఎంతసేపు పోయిందో....
ఎవరో తలుపులు బద్దలయేలా తట్టుతున్నారు...
బద్దకంగాలేచి వళ్లు విరుచుకుంది. పిడుగు
పాటులా ఏమిటీ తలుపు చప్పుడు. లేచి కొడిగట్టిన
దీపాన్ని సవరించింది. గడియారం మూడు
చూపెడుతోంది... అడుగులో అడుగు వేసుకుంటూ
వెళ్లి తలుపు తెరచింది సీత. తలుపులు తెరచు
కోవడం ఎదుటి వ్యక్తి లోపలికి రావడం, సీత
చెంప ఛెళ్లుమనడం ఓ తృటిలో జరిగిపోయాయి.
నిద్రమత్తు వదిలిపోయింది సీతని, కోపంతో

42 వ పేజీ చూడండి

వళ్లు ఒణికి పోతూంది. మాట రావడంలేదు. "లేకుంటే ఎంతసేపు తలుపు బాదడం ! ఇరుగు పొరుగు ఇళ్లవాళ్లు చూస్తే ఏమనుకుంటారు ? నా పరువు తీయాలనా ?" హుంకరిస్తున్నాడు పెద్దబావ ! అతనికి వచ్చిన కోపం. పరువు పోతూందన్న భయం చూస్తే నవ్వొచ్చింది సీతకి. "నువ్వు రెండు మూడు గంటలకి రావచ్చు. కాని ఆ సంగతి పక్కింటి వాళ్లకి తెలియకూడదు. అవునా ? నువ్వు నీ పెళ్లాన్ని కొట్టవచ్చు, తిట్ట వచ్చు. అది పక్కింటి వాళ్లకి తెలియకూడదు అవునా ? ఏం బావా !" సీతకి కోపం పోయింది. బావ నైతికపు విలువలకి నవ్వువచ్చింది. ఎదు రించి సమాధానం చెప్పేసరికి రెచ్చిపోయిన బావ ఏం చెయ్యాలా, అని చూస్తున్నాడు.. చవితి చంద్రుడిలా సన్నగా నవ్వు తూంది సీత. బావంటే భయంలేదు... అందుకే ఆ నవ్వు. కాని తనని హేళన చేస్తూందనుకున్నాడు బావ మగవాడికి పెడర్థాలు తీయడానికి జన్మతహా హక్కుంది.... 'సిగ్గులేక నవ్వుతావేం నీలాంటి పీడల మూలాన్నే మొగాళ్లు ఇళ్లు పట్టకుండా తిరిగేది.... మొద్దు నిద్దరా నువ్వూ' విసుక్కుంటూ లోపలి గదిలోకి నడిచాడు... 'నేను పీడనా ! నన్ను చూడలేక ఇల్లు పట్టకుండా తిరుగుతున్నావా ?' దారికడ్డం వెళ్లి నిలదీసి అడిగింది సీత. 'కోటు వదలు' అంటూ విదిలించాడు. 'చెప్పు నువ్వన్నదేమిటి ? నన్ని అడవిలో పడేసి నువ్వీ అపరాత్రికి ఇంటికి రావ డానికి కారణం నేనా ?.... బావా, నేను పాత సీతని. కాదా ?' కోపంలోనే ప్రాధేయపడింది సీత 'చూడు. ఇంతరాత్రికి వచ్చినా నువ్వు నన్నేం ఆదరించావు ? నిలదీసి అడుగుతున్నావు.... అదే కాంతం అయితేనా ? ఆప్యాయంగా ఆహ్వాని స్తుంది. మంచంమీద కూర్చోపెట్టి అలసట తీస్తుంది. గంధం పూస్తుంది. మల్లెల దండలు కడుతుంది. చిలిపి కబుర్లు చెప్పి ఇదే స్వర్గం అనిపి స్తుంది. నువ్వో ! నిద్రముఖం నువ్వూ !' చీద రించుకుని పక్కకి నడిచాడు. కాని సీతకి ఈ దెబ్బ పిడి నెత్తిన పడ్డట్టయింది.... అతని కోటు వదలలేదు.... వదలమని పక్క తోసేసి వెళ్లి పోయాడు పెద్ద బావ.....మారుమాట అడలేక కిందని పడ్డ సీత అలాగే పడుకుంది. ఏమిటి తను విన్నది ? వూహించుకుందా ? తన చెవులే తన్ని మోసం చేయడం లేదుకదా ?....

పడి పోయిన సీతని ఏ భూమాతా తన వడిలోకి తీసుకోలేదు. కాస్సేపటికి పెద్దబావకే అనుమానం వచ్చింది— ఇలా పడిపోయిందేమిటి అని. దగ్గ రికి వచ్చి చూశాడు. చూస్తూనే వున్నాయి సీత కళ్లు. కాని ఏమిటో చూస్తున్నాయి. 'సీతా ?' అని. అతి నెమ్మదిగా పిలిచాడు. పలకలేదు సీత. పాపం ! తనకోసం ఎదురు చూసి అలిసి నిద్ర పోయింది. కోపంలో చెయ్యి చేసుకున్నాను— అని తనలో తానుగా బాధపడ్డాడు. 'సీతా' అంటూ ఆప్యాయంగా వెన్ను నిమిరాడు. ఆ స్పర్శకి గత జీవితం అంతా మారు పల్కింది సీతలో. 'బావా' అంటూ అతని ఒడిలో తలదూర్చి భోరున ఏడ్చింది. ఆ ఏడుపు దేనికి ? గతాన్ని తలుచు కుని. సుందర స్వప్నంలాంటి గతాన్ని తల్చుకుని.

పిచ్చిదానా!....

19 వ పేజీ తరువాయి

ఆ ఏడుపు ఎందుకు ? వర్తమానాన్ని తల్చుకుని – పీడకలలా తయారై వూపిరి సలపనీయకుండా చేస్తున్న వర్తమానాన్ని తల్చుకుని.... సీత భోరున ఏడ్చింది. "బావా ఎందుకిలా మారిపోయావు ? నన్నెందుకిలా మార్చేశావు. మామయ్యేంటే ఈ స్థితికి గుండెపగిలేది." అంది ఏడుస్తూనే. పూర్తిగా మొరడు బారని పెద్దబావ, పూర్తిగా సహృదయుతని తెంచేసుకోలేని పెద్దబావ సీతని గట్టిగా కౌగలించుకున్నాడు— ఆ బిగువులో జీవి తపు ఒడుదుడుకుల అర్థం ఇమిడి పోయింది. ఇంకెప్పుడూ జరగదన్న హామీ ఉంది. అంతా మరిచిపోయి— ఈ ప్రేమికుణ్ణి క్షమించమన్న అభ్యర్థన ఉంది. సీత అలసిన కన్నులు కొత్త కాంతి తెచ్చుకుని మెరిశాయి. తూర్పున వెల్గు రేఖలు కూడ పరచుకు వస్తున్నాయి.

పెద్ద బావకి పెద్ద బుద్ధులు వస్తున్నయని పసికట్టిన సీత ఎన్నో విధాల ప్రయత్నించింది..

"ఈ మధ్య రోజుకి ఆరు కార్టూన్ లు వేస్తున్నాను" అన్నాడు ఆర్టిస్టు అప్పారావు.

"అసలు ఏ వస్తువుమీద అన్ని వేస్తున్నావ్?" అన్నాడు మిత్రుడు ఆశ్చర్యంగా

"చీకటిమీద" అప్పారావు గర్వపడ్డాడు.

కె రంగారావ్

మామూలు మనిషిగా తయారు చేయాలని. తిరిగి అర్థరాత్రిపూట ఇల్లుచేరి కక్కపోస్తే నోరుమూసుకు కడిగి, లాలించి "ఇది తప్పు మని ద్దరి జీవితాలూ ఇలా నలిపేస్తారా ?" అని చెప్పి చూసింది. ఇదింతేలే.

విరుచుకుపడదు : అని మరీ ధైర్యం పుంజు కున్నాడు పెద్దబావ. తప్పతాగి ఇంటికి వచ్చి, ఒకటే సొద. కాంతం సొద. ఎవరా కాంతం అన్నది ఇట్టే పసికట్టింది సీత. కాని తనేం చేయగలదు ? కాంతానికీ తనకీ పోలికెక్కడ ? కాంతంలా తన కెప్పటికీ రాదా నేర్పు !.... పేచీ పడ్డం ప్రారం భించింది సీత. 'నోరు మూసుకుంటే మరీ మూసేస్తున్నారు. నేనీ నరకం భరించలేను. చంపే యండి' అని తలబాదుకు ఏడ్చింది. హేళనగా నవ్వాడు పెద్ద బావ— చద్దామనుకున్న వాళ్లని ఎవరేనా చంపాలా అన్నట్టు.

'నాకెందుకింత అన్యాయం చేస్తారు. నా జీవిత మేం పెరిగిపోయిందని ?' ఏడ్చింది. 'బాధ్యతల్లో ఉన్న గొడవే అది. ఓ సంవత్సరంలో ఓ యుగం గడిచినంత నిస్పృహ. ఛ ! నేలక పెళ్లాడాం. నువ్వుపో— నీ వాళ్ల దగ్గరికి. నువ్వుపో నీ ఇష్టం వచ్చిన చోటుకి' అంటూ అరిచాడు పెద్దబావ. 'నువ్వు పో అంటే ఎక్కడికి పోను. నడిస్తేనే ఏమిటా పరుగనే తండ్రి కొడుకువేనా నువ్వు ! నీలో ఇంత కర్కశత్వమా' కాళీ రూపం ధరించింది సీత. తనకి నిస్పత్తువ కళ్లేదాకా చితక బాదాడు. పచ్చని శరీరం దద్దుర్లు తేలింది. కళ్లు జ్యోతుల్లా వెల్గాయి. కాని ఏడ్వడం మానేసింది సీత. తుఫాను ముందు స్తంభించిన సంద్రంలా ఉందామె మనస్సు.... ఒక ఆడదాన్ని లొంగదీయ లేక పోయానన్న కోపంతో తలుపులు తెరచుకు బయటికి నడిచాడు. పెద్దబావ.... అది జరిగి మూడు రాత్రులు గడిచింది. ఈ రాత్రికూడ దీపం వెల్గించి కూర్చుంది సీత....

గదిలో బిక్కుబిక్కుమంటూ ఒదిగి కూర్చుంది సీత. బయట గాలీ వానా. లోపల వూపిరి సలపని స్తబ్ధత. విచిత్రం.... దీపంకేసి చూస్తున్న సీత కళ్లు వర్షిస్తూనే ఉన్నాయి. పిడుగు పడిన చప్పుడులో పాడే వీధి తలుపు తెరచుకుని పెద్ద బావ వచ్చాడు. ఆత్రంగా లేచి నిలబడింది సీత. కళ్లు తెరిచి తన ముందు కనబడుతున్న దృశ్యం చూడలేకపోయింది. సంస్కారంలేని జుట్టు, జుగుప్స కల్గిస్తున్న బట్టలు, చింత నిప్పులలా కణకణ లాడుతున్న కళ్లు— ఈ పెద్ద బావకోసమేనా తనంత పరితపించింది ! స్తబ్దయి నిలబడి పోయింది సీత. భయంకరంగా నవ్వాడు పెద్దబావ. 'నువ్వో నేనో అన్నానుగా.... రా నాచేతుల్లోకి రా' అంటూ అరుస్తున్నాడు. అయినా సీత జాపిన చేతుల్లోకి తూరీగలా వెళ్లి వాలింది. ఇనుప చేతుల్లా అతని చేతులు సీతపీక నొక్కేస్తున్నాయి. అతని కళ్లలో భయంకరమైన వెల్గు— ఆమె కళ్లలో కొడికడుతూంది. 'బావా ఏమిటిది. పోనీలే— చంపెయి. అదేనయం.' మాట రావడం లేదు. అయినా సీతకళ్లు మాట్లాడుతున్నాయి. 'నే వరిగెట్టకుండా వెళ్లిపోతున్నాను బావా. వచ్చే జన్మలో కాంతం కడుపున పుడతాను. నన్ను చేపట్టు' అంటూ నవ్వుతున్నాయి సీత కళ్లు... పిడుగుపడి దద్దరిల్లి పోయింది ప్రకృతి.... కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తూంది— ప్రకృతి....

భవిష్యత్తులో .... చిన్నది !!!

పెద్దబావ తాగుడు మైకంలో భార్యని చంపాడన్నారు. మతి చెలించిందన్నారు, కాంతం కాలదన్నింది. ఉద్యోగం వూడింది. రామకొండ కష్టపడి శిక్ష తప్పించి అన్నగార్ని పల్లెటూరికి తరలించేసరికి చనిపోయిన పెద్ద మామయ్య తిరిగి వచ్చినంత పనైంది ! కాని నడిచి పోయిన సీత తిరిగి రాలేదు.... తమ ఇంట మూడోనాడు వచ్చా డని కంటక పడులోంది వెంకటలక్ష్మి. పిచ్చి దానా ! ఏమిటా పరుగు ? నేనూ వస్తాను అంటూ రోడ్ల వెంట తిరుగుతున్నాడు పెద్దబావ.

(ఏం లోటు చేశాను. వాడికి అంటూ గాలిలో దెయ్యాలని పల్కరిస్తున్నాడు పెద్దమామయ్య.

నేనేం చేశాను అంటూ చీకటిని ప్రశ్ని స్తూంది సీత.

నేనేం చేశాను ? అంటూ పంచ భూతాలని ప్రశ్నిస్తున్నాడు పెద్దబావ.

అంతా దైవేచ్ఛ! అంటున్నారు పెద్దలు.) ★